ఆందోళన వద్దు.. అండగా ఉంటా

- నిరుపేదలపై కాంగ్రెస్ కన్నెర్ర
- హరిజన బస్తీ వాసులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


హరిజనబస్తీవాసుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, సెప్టెంబర్ 2 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట హరిజనబస్తీ వాసులకు అండగా ఉంటానని, ఆందోళన చెందవద్దని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. సోమవారం హస్మత్‌పేట హరిజనబస్తీలో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తాము ఇక్కడే పుట్టాం, ఇక్కడే పెరిగాం, 50 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్నాం, నోటీసులు ఇచ్చి ఇప్పుడు పోవాలంటే ఎక్కడ పోవాలని పలువురు స్థానికులు ఎమ్మెల్యే కృష్ణారావును వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరిజనబస్తీవాసులు నిశ్చింతగా ఉండండి, మీకు నేను అండగా ఉంటా.. ఏఆపద వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటా భయపడేదేమీ లేదని భరోసా కల్పించారు. ఇతర పార్టీల నేతలు కొందరు దొంగే దొంగ అన్నట్లు ఎఫ్‌టీఎల్ భూమిలో ఇండ్లు కట్టుకొని ఉన్నవారే హరిజనబస్తీలో నిరుపేదల ఇండ్లపై కన్నేసి హైడ్రా అధికారులకు ఫిర్యాదులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరెన్నో కుయుక్తులు పన్నినా...? వారి ఆటలు, ఎత్తులు జిత్తులు సాగబోవనిచ్చేది లేదని ఆయన స్పష్టం చేశారు. 45,50 ఏండ్లుగా హరిజనబస్తీలో ఇంటి నిర్మాణాలు చేపట్టుకొని నివాసముంటున్న వారికి అధికారులు నోటీసులు అందజేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికి, కమ్యూనిటీహాల్‌కు నోటీసులు ఇవ్వడం పై ఆశ్చర్యమేస్తుందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో నోటీసులు లేవు..

తొమ్మిదిన్నరేండ్ల కాలంలో హరిజనబస్తీ వాసులకు అధికారులు ఎలాంటి నోటీసులు అందజేయలేదని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలపై కన్నెర్ర చేయడం బాగాలేదన్నారు. హరిజనబస్తీ అనేది బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పడింది కాదు, 45, 50 ఏండ్ల క్రితం ఏర్పడిన బస్తీ ఇందులో అందరూ నిరుపేదలు నివాసముంటారు, నిరుపేదలను ఆదుకోవాల్సింది పోయి వారిని ఇక్కడి నుంచి వెళ్లగొట్టాలని అనుకోవడం సరికాదన్నారు. కొందరు వివిధ పార్టీలకు చెందిన నేతలు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నేతలెవరైనా రాజకీయాలు చేయాలనుకుంటే చేసుకోవచ్చు కానీ పేదల ఇండ్లపై కాదని హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, సయ్యద్ ఎజాజ్, నర్సింగ్‌రావు, రాజు, పోచయ్య, మట్టి శ్రీను, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లంపేట్,శంభీపూర్‌లో
హైడ్రా అధికారుల బృందం

దుండిగల్,సెప్టెంబర్2: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్,శంభీపూర్‌లల్లో హైడ్రా అధికారుల బృందం సోమవారం పర్యటించింది.మల్లంపేట్‌లోని కత్వా(పెద్ద)చెరువులోకి వరదనీరు రాకుండా మూసివేశారనే స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ప్రధానంగా బౌరంపేట్ వైపు నుంచి వచ్చే ఫీడర్‌చానల్‌తో పాటు సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం వైపు నుంచి సర్వేనంబర్ 81మీదుగా వచ్చే వరదనీటి కాలువను పూడ్చివేయడంతో సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కత్వాచెరువులోకి వరదనీరు చేరడం లేదని గుర్తించారు.ఫలితంగా ఇంత ఉధృతంగా వానలు పడుతున్నా చెరువులోని నీటి మట్టం ఏమాత్రం పెరగనట్లు తేల్చారు. అనంతరం మల్లంపేట్‌లోని కత్వాచెరువు ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లక్ష్మీ శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్‌లోని విల్లాలను పరిశీలించారు.అదే విధంగా పోతిన్‌కుంట,నేరేళ్ల నాలాను సైతం హైడ్రా అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

బాలానగర్ ఆరోగ్య కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబర్ 2 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. సోమవారం ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్, బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ల పరిధిలోని ఆరోగ్యకేంద్రాలు, యూపీహెచ్‌సీలు, బస్తీ దవాఖానలను ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పగుడాల శిరీష బాబు రావు, సబీహగౌసుద్దీన్‌లతో కలిసి సందర్శించారు. బస్తీ దవాఖాన, ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన సరైన మందులు సక్రమంగా సరఫరా అవుతన్నాయా..రోగులకు మందులు ఇవ్వడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖాన, ఆరోగ్య కేంద్రాలలో కావాల్సిన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేవని ఇప్పుడు ఎందుకు మందులు సరఫరా కావడంలేదని ఆయన వైద్యులను ప్రశ్నించారు. కొందరు ప్రజలు తనకు ఫోన్ చేసి మందులు రావడంలేదు అని పిర్యాదులు చేస్తున్నారని తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలి

భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్2: కొంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అపర్ణఫామ్‌గ్రోవ్, అవనిగార్డెన్స్, నూజీవీడు స్వీడ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపర్ణఫామ్‌గ్రోవ్‌లో గత కొన్నేండ్లుగా డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో డ్రైనేజీ అవుట్‌లెట్ ఇతర ప్రైవేట్ వ్యక్తుల స్థలాల నుంచి వెళ్లాల్సి ఉండగా సంబంధిత భూ నిర్వాసితులతో చర్చించి ఒప్పించారు. నాయకులు రాజిరెడ్డి, సతీశ్‌సాగర్, శివాజీరాజ్, జనార్దన్‌రెడ్డి, సరితరావు, శ్రీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణ, అశోక్ కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

చందానగర్‌లో కార్పొరేటర్ మంజులారెడ్డితో కలిసి డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

అల్లాపూర్‌లోని ఓ బస్తీలో వరదనీరుతో జలమయమైన కాలనీ వీధులు

వీధులన్నీ జలమయం

- ఆయా ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

వరదనీరుతో సెంట్రల్ మీడియంలో చేరుకున్న మట్టిని తొలగిస్తున్న సిబ్బంది

మియాపూర్, సెప్టెంబరు 2 : రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రహదారులు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపై ఇసుక మేటలు పేరుకుపోయాయి. సోమవారం సాధారణ జల్లులు కురవడంతో సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. ప్రధాన రహదారుల వెంట, సెంట్రల్ మీడియం మధ్యలో వరదతో పెద్ద ఎత్తున మట్టి కొట్టుకుని వచ్చి చేరింది. నాలాలు , మ్యాన్ హోళ్లలో పెద్ద ఎత్తున వ్యర్థాలు చేరటంతో పారిశుధ్య సిబ్బంది వాటి తొలగింపు ప్రక్రియను నిర్వహించారు. వరద సహాయక చర్యలను జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఫోన్ ద్వారా సర్కిల్ అధికారులతో సమీక్షించారు. క్షేత్రస్థాయిలో మాన్‌సూన్ బృందాలు, సిబ్బంది పకడ్బందీగా పని చేసి మట్టి ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి ముంపు సమస్య చర్యలు..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరదముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద పెద్ద ఎత్తున వరదనీరు చేరి జలమయమైన ప్రాంతాన్ని సోమవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్య పరిష్కారానికి రూ. 4 కోట్ల నిధులు కేటాయించానని త్వరలో పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో పాటు శేరిలింగంపల్లి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు తూముల పరిశీలన...

మియాపూర్: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్, మియాపూర్ డివిజన్‌లలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, దొడ్ల వెంకటేశ్, ఉప్పలపాటి శ్రీకాంత్ సహా కాలనీ వాసులు, పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ధరణీనగర్‌లో కాలనీలో నాలా పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అంబీర్ చెరువు తూమును , మియాపూర్ డివిజన్ లక్ష్మీనగర్ నాయినమ్మ కుంట చెరువు తూము ప్రాంతాలను పరిశీలించారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షంషీగూడ వైపు అంబీర్ చెరువు తూమును అధికారులు ఎటువంటి అనుమతుల్లేకుండా తొలగించారని, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, చెరువులో వేసిన చేప పిల్లలు కొట్టుకుపోయి తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మత్స్యకార సంఘం ప్రతినిధి నీరుడు లక్ష్మణ్ ముదిరాజ్ తెలిపారు.

చందానగర్‌లో ఎమ్మెల్యే గాంధీ పర్యటన ..

కొండాపూర్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.

కూలిపోయిన పురాతన ఇండ్లు..

దుండిగల్: వానలతో దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, దుండిగల్ విలేజ్‌లోని రెండు పురాతన ఇండ్లు కూలిపోయాయి. గ్రామానికి చెందిన రాజలింగం,రుక్కమ్మ దంపతులు కూలీపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి రెండుగదులు కలిగిన పురాతన ఇల్లు ఉంది.ఆదివారం రాత్రి భోజనానంతరం దంపతులు ఇద్దరు ఓ గదిలో పడుకున్నారు. వానలతో మట్టిగోడలతో నిర్మించిన రేకుల ఇండ్లు కావడంతో పూర్తిగా తడిసిన ఓ గది కూలింది. దుండిగల్ గ్రామానికే చెందిన తమ్మలి బాలమణి పాతబడిన ఇంట్లోని ఓ గదిలో నిద్రిస్తుండగా శనివారం రాత్రి వారు పడుకున్న పక్కగది కుప్పకూలింది.దీంతో బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మ్యాన్ హోళ్లలోకి కొట్టుకు వచ్చిన వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

జలమయమైన లింగంపల్లి అండర్ బ్రిడ్జి ప్రాంతాన్ని కార్పొరేటర్ రాగంతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఇబ్బందులు లేకుండా చూడాలి

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్2: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల ఉపకమిషనర్లు నరసింహ, మల్లారెడ్డిలతో పాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలనీల్లో వర్షపు నీరు నిల్వకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు వీధులన్నీ శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు స్ప్రే చేయించాలని, ప్రజలకు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ముందుకెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

అల్లాపూర్,సెప్టెంబర్1: రెండ్రోజులుగా ఎడతెరిపి తేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా సస్టార్ నగర్,రాజీవ్‌గాంధీనగర్ లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరదనీరు చేరడంతో వీధులన్నీ జలమయమయ్యాయి.సోమవారం కార్పొరేటర్ సస్టార్‌నగర్ కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజీవ్‌గాంధీనగర్ లో అధికారులతో కలిసి పర్యటించి,ఇండ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లల్లో వరదనీరు నిలిచి,వస్తువులతో పాటు,బియ్యం వంటి నిత్యావసర సరుకులు తడిసిపోయి తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంటింటికీ పంపిణీ చేయించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి,రోడ్ల పై ఎప్పటికప్పుడు వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సస్టార్‌నగర్ లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అంబీర్ చెరువు అలుగు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మట్టి తొలగింపు పనులను పరిశీలిస్తున్న చందానగర్ డీసీ మోహన్‌రెడ్డి

దుండిగల్‌లో కూలిన బాలమణి రేకుల ఇల్లు

కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేయాలి

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జీడిమెట్ల, సెప్టెంబర్ 2 : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాశ్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్, జీడిమెట్ల పారిశ్రామిక వాడకు సంబంధించిన లారీలు, ట్రక్కులు ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేస్తున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని పలువురు ఆ ప్రాంత బీఆర్ఎస్ నాయకులు సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఆర్ నాయక్ నగర్, జీడిమెట్ల పారిశ్రామిక వాడ కు సంబంధించిన లారీలు, ట్రక్కులు ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయడంతో పలువురు ప్రమాదాల భారిన పడుతున్నారని, అలాగే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించి వర్షం తగ్గిన వెంటనే ట్రక్కులు, లారీలు వారికి కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేసుకునే విధంగా చూడాలన్నారు.

సమగ్ర కులగణన చేపట్టాలి

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 2: ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ నేతలు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ పలువురు సోమవారం జగద్గిరిగుట్టలో రాస్తారోకో చేశారు. ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీ తీశారు. . రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బీసీలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఓటుబ్యాంకు రాజకీయాలు మాని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. నేతలు పర్వత సతీశ్‌కుమార్, అనీల్, రాంబాబు, కుమార్, సాయిబాబు, భిక్షపతి, నారాయణ, శ్రీనివాస్, బాల్‌రాజ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సహకార సంఘం
అభివృద్ధే లక్ష్యం

కుత్బుల్లాపూర్:దూలపల్లి పీఏసీఎస్‌లో పలు అవినీతి,అక్రమాలు జరుగుతున్నట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, సొసైటీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని చైర్మన్ గరిశె నరేందర్‌రాజు అన్నారు. సోమవారం దూలపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020లో తమ హయాంలో ఏర్పడిన పాలకమండలి హయాంలో రైతుల సంక్షేమం కోసం, పీఏసీఎస్ అభ్యున్నతికి నిర్విరామంగా పని చేస్తున్నామన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

బీఆర్ఎస్ సీనియర్ నేత నరేందర్‌గౌడ్‌కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పుష్పగచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **Mr. KOLA PRASANTH,** S/o. Sri. HANUMANTHA RAO (AADHAAR **No.2778 2149 4733) purchasing the Property bearing House bearing No. 4-78TO93/235/1, (PTIN No.1119995367), on Plot Bearing No.235/1, in Sy.Nos.78 to 93,** admeasuring 200 Sq. Yards or equivalent to 167.2 Sq meters, Situated at RAJA RAJESWARA NAGAR of **"KONDAPUR VILLAGE"** Serilingampally Mandal, Under G.H.M.C, Serilingampally Circle, Ranga Reddy District, Telangana State from it's legal Owner **MOHAMMED SALAMATH** (Regd. A.G.P.A Holder Vide Document No. 5071/2024 Purchased the above said property from RENUKUNTA CHANDER KUMAR) and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property. Any person/s or any organization is having any right, title, interest, claim, Road widening issues, any other Govt. related Issues, Prior Agreements, Token Advances, Civil Issues, Neighbour Issues, Issues between Family Members, Charge or Demand or any type of other issues on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **TEN (10) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- S.VENKAT RAO M.Com, LL.B.
ADVOCATE
Plot No.1, KONDAPUR "X" ROAD,
SERILINGAMPALLY, HYDERABAD.
Cell: 9848247466.